నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ- మహమ్మదాబాద్



మండలం మంగంపేట్ తాండ ప్రాథమిక పాఠశాలలో సీనియర్ అడ్వకేట్ వంగిపురం కృష్ణ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మణీ బాయ్ పలకలు అందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువు కొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ప్రతి తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయనగదు బహుమతి అందజే యనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రంగ్యా నాయక్, బాలు, పాండు పాతి బాయ్, మనీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం. గోడౌన్ ను కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారు.త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ లో గల ఈవీఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ముందుగా గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈవీఎం., వీవీ.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,ఆర్.డి.ఓ నవీన్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , ఎన్నికల డి.టి.జాఫర్,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఏపీ జితేందర్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఏపీ జితేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు.అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సి డబ్ల్యూ సి మెంబర్ చల్లా వంశీరెడ్డి , నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే శ్రీ రాంమోహన్ రెడ్డి , మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- జడ్చర్ల

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు వారికి డిమాండ్లను నెరవేర్చాలని బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంను ముట్టడించారు..మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించబోయే రెండవ పిఆర్సి వర్తింపచేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, జీవో నెంబర్ 1037 లో లో ప్రతిపాదించిన విధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను థర్డ్ పార్టీకి అప్పచెప్పకూడదన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థలాలు, కేటాయించాలన్నారు. ప్రమాదాల కారణంగా మరణించిన కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టి ,దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని పలు డిమాండ్లతో మున్సిపల్ కార్మికులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ ,కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

సబ్సిడీ కోసం ఎగబడిన లబ్ధిదారులు

నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ ప్రభుత్వం గృహ వినియోగ దారులకు ఉచిత విద్యుత్ వంట గ్యాస్ పై సబ్సిడీ రానివారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని మండల పరిషత్ అధికారి శరత్ బాబు తెలిపారు. ఆధార్ కార్డు. తెల్ల రేషన్ కార్డు. ఇందిరమ్మ దరఖాస్తు ఫారం. కరెంట్ బిల్లు. గ్యాస్ బుక్కు ఫోను తీసుకొచ్చి మీ సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు.

ఆర్ఐ సస్పెండ్‌కు కారణం నేనే : బాధితుడు రాఘవేందర్

నవతెలంగాణ - బాలానగర్



రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితుడు రాఘవేందర్ అన్నారు, బాలానగర్ మండల పరిధిలోని హిమాచపూర్గ్రామానికి చెందిన అంజయ్య మృతిచెందగా 113 సర్వే నెంబర్ ఎకరా పొలం డిసెంబర్ 2023 బాధితుడు విరాసకు పెట్టుకోగా ఎంక్వయిరీ అధికారి ఆర్ఐ వెంకట్‌రెడ్డి అంజయ్యకు ఇద్దరు భార్యలున్నప్పటికీ పెద్ద భార్య పెంటమ్మ. చిన్న భార్య కన్యాకుమారిఒకే భార్యకు భూమి విరాట్ చేయడంతో 26.3.2024 తహసీల్దార్ నిరాశతో కార్యాలయంలో కోర్టులో కేసు నడుస్తుందని విరాసత చేయరాదని దరఖాస్తు చేసుకున్నప్పటికీ మండల రెవెన్యూ అధికారులు ఒకరి పేరు మీద వీరాశ చేయడంతో కోర్టును ఆశ్రయించిన రాఘవేందర్ విచారణ అధికారి ఆరే వెంకట్ రెడ్డిని సస్పెండ్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు రావడంతో ఇటీవల జిల్లా అధికారులు విచారణ అనంతరం ఉత్తర్వులు జారీ చేసినట్లు బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు.. అనంతరం ఆర్ ఐ వెంకట్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

'ఇటుక బట్టీలు తక్షణమే తొలగించాలి'

నవ తెలంగాణ-మహబూబ్ నగర్

ఇటుక బట్టీలు పిల్లలమర్రి హనుమాన్ తండాకు అనుకొని పొగ చిన్న పిల్లల కండ్లల్లో పడటం జరుగుతుందని వీటిని తక్షణమే తొలగించాలని తెలంగాణ వ్యవసాయా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు.బుధవారం ఆయన గిరిజనులతో కలిసి ఇటికబట్టీల వల్ల ఇబ్బందులు పడుతున్న వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి ఇటుక బట్టీలు పిల్లలమర్రి హనుమాన్ తండా కు అనుకొని ఉండటంతో వారికివిపరీతంగా దొడ్డలోని పల్లి గ్రామానికి చెందిన బియ్యం కృష్ణయ్య గొల్ల శంకరదొడ్డలోని పల్లి గ్రామానికి చెందిన బియ్యం కృష్ణయ్య గొల్ల శంకరయ్య లకు సంబంధించిన బట్టీల నుండి వచ్చే బూడిద విపరీతంగా పొగ చిన్న పిల్లల కండ్లల్లో పడటం జరుగుతుందని వీటిని తక్షణమే తొలగించాలని డిమాండ్. ఈ సమస్యపై అనేకసార్లు తాండవాసులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లికే వీటిలో చాలామంది పెద్దవాళ్లు ఉన్నారని చెప్పి అమాయకులైన గిరిజనులను పట్టించుకోకుండా వదిలేయడం జరిగిందన్నారు దీనివల్ల చాలామంది ముసలి వాళ్లకు పిల్లలకు కండ్ల ఆపరేషన్లు సైతం జరిగియన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని 16వ వార్డులో గల పిల్లలమర్రి తాండలో సుమారు 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు.మంచినీళ్లు తినే ఆహారంలో ఇటుక బట్టి నుండి వచే బూడిద మొత్తంపడుతుందని అన్నారు అనేకసార్లు జిల్లా కలెక్టరుకు ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకుపోయిన ఎవ్వరు పరిష్కరించలేదని వాపోయారు ..తక్షణమే ఇతుకబట్టులను తొలగించి గిరిజన కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దశరథ్,మెగ్యానాయక్.శివ నరేష్ లక్ష్మాణ్ గణేష్ కే లక్షమాన్ నాయక్, బాలు విజయ్ సతీష్, నవీన్, రాజేష్.సంతోష్,రంలాల్,సిద్ధు,బాన్నిలాలీబాయ్,జుమనీ దేవి.మంగిభాయ్ తదితహారులు పాల్గొన్నారు

ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ జయంతి

నవతెలంగాణ- జడ్చర్ల

చత్రపతి సాహు మహారాజ్ 146వ జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణంలోని బీసీ సేన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ తను సింహాసనం అధిష్టించే నాటికి తన రాజ్యంలో అన్ని రంగాల్లో బ్రాహ్మణులు నిండిపోవడం చూసిన సాహు మహారాజ్ బ్రాహ్మణేతరుల ని ఉన్నత ఉద్యోగాల్లోకి తెస్తే తప్ప వారి సామాజిక హోదాలో, జీవితాల్లో మార్పు రాదని భావించి వారికి స్కూల్స్, హాస్టల్స్ ప్రారంభించి విద్యని ఉద్యమంగా నడిపారని ఆయన సేవలనుకొనియాడారుకొల్హాపూర్ పట్టణంలో అన్ని కులాల వారికి హాస్టల్స్ నిర్మించి. ప్రతి గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల నేర్పరచి అందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యనందించాడు.ఈ కార్యక్రమంలో బీసీసేత్రీ మండలఅధ్యక్షులు బొల్లెమోని నిరంజన్ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు,జిల్లా నాయకులు కుర్వ గడ్డపల్లి గోపాల్ మల్లె బోయినపల్లి గోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగాపూర్ భీమ్ రాజ్,నరేందర్ కావాలి రాములు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ- జడ్చర్ల

ఉదండాపూర్ గ్రామానికి చెందిన వన్నాడ మల్లయ్య వయసు 55 సంవత్సరాలు. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భోజనం చేసుకుని పోలం దగ్గరికి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లాడు. సాయంత్రానికి ఇంటికి తిరిగి రాలేదు కొడుకు కృష్ణయ్యకు అనుమానం వచ్చి వెళ్లి చూడగా మోటార్ సైకిల్ మాత్రమే ఉంది. తండ్రి కనిపించకపోయేసరికి చుట్టుపక్కల చుట్టాల దగ్గర వెతికిన ఆచూకీ దొరకలేదు. కొడుకు కృష్ణయ్య మా నాన్నగారి ఆచూకీ తెలుపగలరని ఫిర్యాదు చేశాడు. కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ నాగేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెరవేరని సాగునీటి కల

- ఉమామహేశ్వర లిఫ్ట్ భూమి పూజకు 9 నెలలు
- నాడు హడావుడిగా లిఫ్టుకు జీఓ విడుదల
- కంప మధ్యలో లిఫ్ట్ పైలాన్
- అందోళనలో అన్నదాతలు



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా నల్లమలలోనే చెంచులు జీవిస్తున్నారు. పదర, బల్మూరు, అచ్చంపేట, లింగాల, ఉప్పునుంతల,నాగర్‌కర్నూల్ నియోజకవర్గం తెలకపల్లి మండల పరిధిలో 53 గ్రామాల పరిధిలో 57200 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. పాలమూరు రంగారెడ్డి పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయరు నుంచి 25 కిలోమీటర్లు కాల్వ ద్వారా నీటిని తరలిస్తారు. లింగాల మండలం సూరారం గ్రామ సమీపాన లిఫ్ట్ ఏర్పాటు చేసి 70 మీటర్లు ఎత్తిపోసి బల్మూరు దగ్గర కొత్తగా ఏర్పాటు చేయనున్న రిజర్వాయరు నింపాల్సింది. ఈరిజర్వాయరు ద్వారా లింగాల, అచ్చంపేట, బల్మూరు మండలాల పరిధిలోని గ్రామాల ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. ఫేజ్ -1 నిర్మాణ పనులకుగాను రూ.1534.50 కోట్లను కేటా యించారు. మొదటి ఫేజ్‌లో అచ్చంపేట మండల మరిధిలో 15 గ్రామాలకు 23220 ఎకరాలు, ఉప్పునుంతల మండల పరిధిలో 4 గ్రామాలకు 1552 ఎకరాలు, బల్మూరు మండల 20 గ్రామాలకు 23072 ఎకరాలకు సాగునీరు అందుతోంది. లింగాల మండల పరిధిలో 8 గ్రామాలకు 4456 ఎకరాలకు, తెలకపల్లి మండల పరిధిలోని 5 గ్రామాలకు 4790 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో ఫేజ్‌లో అమ్రబాద్ మండలంలో 5 గ్రామాలకు 9560 ఎకరాలు,పదర మండలంలో 4940 ఎకరాలకు సాగు తాగునీరు అందుతోంది.ఈపనులకుగాను రూ. 649.10 కోట్లను కేటాయించింది. ఈ పనులు పూర్తి చేయాలంటే రైతుల నుండి ఎటువంటి అభ్యంతరం ఉండరాదు. ముఖ్యంగా మొదటి ఫేజ్ కింద 4142 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. రెండో ఫేజ్ కింద పనులు పూర్తి చేయడానికి 1612 ఎకరాల సాగు భూములను రైతుల నుంచి సేకరించాల్సి ఉంది.ఈ ప్రాంత రైతులు కాల్వల నిర్మాణ పనులు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఉన్న ఎకరం అర ఎకరం భూమి కోల్పోతే మేము ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు.

ప్రాజెక్టులు లేనిదే సాగు చేయలేం.

మేము నల్లమలలో 50 ఏళ్లుగా వర్షాధారం మీద ఆదార పడి పంటలను సాగు చేస్తున్నాం. అతివృష్టి అనావృష్టితో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అందుకే ప్రాజెక్టు నీళ్లు వస్తే...సాగుకు బరోసా కల్గుతోంది. ఇప్పటికైనా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలి.

బ్రహ్మచారి, మున్ననూరు. నాగర్‌కర్నూల్

ఒక పంటకు నీరు వస్తే... చాలు

మేము భూతల్లిని నమ్ముకొని సాగు చేసుకుంటున్నాం. తిండి గింజలు తప్ప ఇతర పంటలు ఏవీ సాగు చేయడం లేదు. ముఖ్యంగా వాణిజ్య పంటలయిన పత్తి , వేరుశనగ వేయాలంటే నీటి వసతి కావాలి. సాగునీటి వసతి కల్పిస్తే...మాకు ఆర్థికంగా ఎదుగుతాం.

లింగం, లక్ష్మిపల్లి బల్మూరు మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

ఉమ్మడి జిల్లాలోనే అత్యంత వెనకబడిన నల్లమల చెంచుల సాగు భూములను తడపడానికి తలపెట్టిన ఉమా మహేశ్వర లిఫ్టుపనులు ఆగిపోయాయి. ఎన్నికలకు ముందు హడావుడిగా జీఓ తెచ్చి భూమి పూజ చేయడానికి అచ్చంపేట పట్టణంలో పైలాన్ ఏర్పాటు చేసి భూమి పూజకు ఏర్పాట్లు చేశారు. అదే రోజు మధ్యహ్నం అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పైలాన్ ఆవిష్కరణ ఆగిపోయింది.ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రెండు నెలల్లో ఉమామహేశ్వర, చెన్నకేషవ లిఫ్టుల పనులు మొదలు పెడతారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే...నల్లమల చెంచు పెంటలకు సాగునీటితో పాటు తాగునీటి సమస్య తీరుతుందని చెంచులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వాలు మారడంతో ప్రాజెక్టులు డీలా

ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గత పాలకులు పదేళ్ల కాలంలో ఈ జిల్లా తాగునీటి ప్రాజెక్టులపై చిత్త శుద్ధి చూపలేదు. గట్టు, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాలు సైతం నిర్లక్ష్యానికి గురౌతున్నాయి. వైఎస్ఆర్ మొదలు పెట్టిన బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులకు ఆశించిన స్థాయిలో నిర్వహణ కోసం నిధులు కెటాయించడం లేదు. పాలమూరు వర ప్రధాయని అని ప్రచారం చేసుకున్న పాలమూరు రంగారెడ్డి పనులు సైతం కూనరిల్లుతున్నాయి. తెలంగాణలో అధికార మార్పిడి జరగడంతో ప్రాజెక్టులు పూర్తి చేస్తారన్న ఆశలు చిగురిస్తున్నాయి.

ఉమామహేశ్వర లిఫ్టు పనులు మొదలు పెట్టాలి

ఈ ప్రాంత చెంచులకు ఉపయోగ పడే ఉమామహేశ్వర లిఫ్ట్ మొదటి రెండో ఫేజ్‌లను వెంటనే మొదలు పెట్టాలి. గత ప్రభుత్వం చివరి హడావుడి చేసి పథకం పైలాన్‌ను ఆవిష్కరించి చేతులు దులుపుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా...పనులను మొదలు పెట్టి ఈ ప్రాంత సాగునీటి సమస్యను తీర్చాలని కోరుతున్నాను.

వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి : కలెక్టర్



మహబూబ్ నగర్ : బాల కార్మికులు పనిచేసే ప్రాంతాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లోని సమావేశ మందిరం లో 14 నుండి 18 సంవత్సరంల లోపు వయస్సు మధ్య గల కౌమార దశ బాల కార్మికులు, 0 నుండి 14 సంవత్సర ముల లోపు వయస్సు బాల కార్మికులపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ బాల కార్మికులు,కౌమార దశ పని చేసే ప్రాంతాల్లో వారిని గుర్తించి తీసుకున్న పునరావాస చర్యలపై సమీక్షించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.ముఖ్యంగా జిల్లాలోని వివిధ మండలం లలో హోటళ్ళ,నిర్మాణ రంగం లో,భిక్షాటన,ఇటుక బట్టీ లు,ఇతర చోట్ల, ప్రమాదకర పనిచేసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించేందుకు కార్మిక శాఖ అధికారులు,మహిళా,శిశు సంక్షేమ శాఖ,బాలల సంరక్షణ అధికారి సమన్వయంతో కలిసి తనిఖీ లు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో బాల కార్మికులను,కౌమార దశలో ఉన్న బాల కార్మికులను గుర్తిస్తే వారిని పనిలో నియమించిన వారి పై బాల కార్మిక నిర్మూలన చట్టం 2016 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని,బాల కార్మికులు, కౌమార దశ పిల్లలను బాలల సంరక్షణ కమిటీ కి అప్పగించి వారి సంక్షేమం కు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలకార్మికులు,కౌమార వయస్సు బాల కార్మికులు పాఠశాల, కళాశాల లో ఉండాలని,పని లో ఉండ వద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించి తీసుకున్న చర్యల నివేదిక సమర్పించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ,పట్టణ ప్రాంతాల్లో 0 నుండి 14 సంవత్సరం ల లోపు,14 నుండి 18 సంవత్సరంల లోపు బాలలను పని లో పెట్టుకున్నా ,వారిని లైంగికంగా వేధించిన అటు వంటి సంఘటనలు బాలల సంరక్షణ అధికారి కి గాని చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కి సమాచారం అందించాలని అన్నారు.జులై 1 నుండి జులై 31వరకు వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ లో తప్పిపోయిన,నిరాదరణ కు గురైన,పని లో ఉన్న బాల కార్మికులను గుర్తించాలని అన్నారు.ఈ సమావేశంలోకార్మికశాఖ సహాయ కమిషనర్ స్వామి,పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ బాబూ రావు,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె.కృష్ణ, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ డి.డి. పాండు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: కలెక్టర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు..బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు చాపకింద నీరులా విస్తరిస్తున్నట్లు, పిల్లలు, యువత లక్ష్యం చేసుకొని మాదక ద్రవ్యాల సరఫరా జరుగుతుందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి యువత తమ జీవితాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాలు సరఫరా, వినియోగం పై పోలీసులకు సమా చారం అందించాలని అన్నారు.పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల వినియోగం రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.అనంతరం ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం రవాణా ప్రమాదకరంగా పరిణమిస్తున్న నేపథ్యంలో తెలంగాణ పోలీస్ శాఖ నిఘా విస్తృతం చేసిందిదన్నారు. మాదకద్రవ్యాల నిరోధించడానికి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని, మాదకద్రవ్యాల రవాణాలో ఎంతటివారున్న ఉపేక్షించబోమన్నారు. మీ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలకు అను గుణంగా జీవితంలో ముందుకు వెళ్లాలని ఒక్క సారి ఈ మాదకద్రవ్యాల బారిన పడి టేస్ట్ చూద్దామని అనుకున్నారంటే ఒక్కసారి తో ఆగిపోకుండా అనేకసార్లు తీసుకొనడం వలన మీ ఆరోగ్యము క్షీణించడమే కాకుండా మీపై క్రిమినల్ కేసులు కూడా అవుతాయి అట్టి కేసులలో కూడా 10 సంవత్స రాలు లేక జీవిత ఖైదు కూడా పడే అవకాశం ఉండడం వల్ల, మీ యొక్క జీవితం మొత్తం జైల్లో ఉండి శిక్షను అనుభవించవలసి వస్తుంది. అందుకనే యువత ఎవరు కూడా తమ జీవితాన్ని ఈ మాదకద్రవ్యాల బారిన పడకుండా చూసుకోగలరని కోరుచున్నాను అలాగే గంజాయి అమ్ముతున్నట్లు ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 కి గానీ, జిల్లా కంట్రోల్ రూం నెంబర్ 871265 9360 గానీ లేకా మీ దగ్గరలోని పోలీసు స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరని కోరుచున్నాను, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ భాస్కర్ రెడ్డి, మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి జరినా బేగం, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ వైద్య సేవలో

అన్నపూర్ణ కిడ్నీ యూరాలజీ ఆస్పత్రి ప్రధమం

- రక్తం కారకుండా.. కుట్లు పడకుండా లేజర్ సహాయంతో ఆధునిక చికిత్స
- ఎంబీబీఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ అరుణ్‌కుమార్





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రక్తం కారకుండా కుట్లు పడకుండా కొతలేకుండా కిడ్నీ వ్యాధికి చికిత్స ఇక్కడ అందించబడును. కిడ్నీలో రాళ్లకు లేజర్ చికిత్స, ఎండోస్కోప్ సర్జరీ, ప్రోస్టేట్ సమస్యలు, మగవారిలో సంతాన లేమీ సమస్యలు, మూత్ర సంబంధిత వ్యాధులు, కిడ్నీ ,బ్లాడర్ క్యాన్సర్ చికిత్సలు వంటివి మా ఆసుపత్రిలో ఆధునికమైన చికిత్స ద్వారా నయం చేయబడునని అన్నపూర్ణ కిడ్నీ యూరాలజీ హాస్పిటల్ డాక్టర్ అరుణ్‌కుమార్ అన్నారు.జడ్చర్ల పట్టణంలోనే ఏకైక ఆసుపత్రిలో మెరుగైన చికిత్స ద్వారా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుతున్నారు. అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వలసల జిల్లా పాలమూరులో కిడ్నీకి సంబందించిన అత్యాధునిక ఆసుపత్రి లేక అనేక మంది రోగులు జడ్చర్ల నుండి హైదరాబాద్‌కు చికిత్సం వెల్తున్నారు. రావాణా ఖర్చులు ఖరీదైన వైద్యం, ఇతర ఖర్చులు కలిపి తడసి మోపెడువుతున్నాయి. అందుకే ఇక్కడ కిడ్నీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అన్నపూర్ణ డిక్నీ యూరాలజీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేశాము. ప్రోస్టేట్ గ్రంధి వాపు మూత్ర ప్రవాహాన్ని నిరోదించడం మూత్రంలో అసౌకర్యాన్ని కల్గించడం మూత్రాశయం, మూత్రనాళం, మూత్ర పిండాల సమస్యలను అధిగమించేలా చికిత్స ద్వారా నయం చేస్తాం. ముఖ్యంగా కిడ్నీలో రాళ్లకు లేజర్ చికిత్స అందించబడును. మగవారిలో సంతాన లేమి సమస్యను పరిష్కరించి సంతానోత్పత్తి కలిగించేలా చర్యలు తీసుకోబడును. కీడ్నీ మరియూ... బ్లాడర్, క్యాన్సర్, చికిత్స ఇక్కడ లబించును.ముఖ్యంగా మానసిక వత్తడి లేకుండా ప్రశాంత జీవనం గడిపేందుకు ప్రయత్నించాలి. ముఖ్యంగా ప్రతి రోజు కొంత సమయం నడకకు ప్రాధాన్యత ఇవ్వాలి.ఆహారంలో ఉప్పు తక్కువ ఉండాలి. మరో ముఖ్యమైన విషయం ఏమంటే ఇక్కడే డాక్టర్ జయ భార్గవి ద్వారా జయ డయాగ్నోస్టిక్ సెంటర్ సైతం నడుస్తోంది. అన్ని రకాల వ్యాదులకు పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసి ఇక్కడే చికిత్స అందించబడును.

ఖేలో భారత్ యూత్ గేమ్స్ పోటీలకు అద్నానుద్దీన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



నేపాల్ దేశం పోఖ్రాలోగల రంగసాల స్టేడియంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఇంటర్నేషనల్ చాంపియన్ షిప్‌కు జిల్లా కేంద్రానికి ఎండి. అద్నానుద్దీన్ పాల్గొంటున్నాడు.యూత్ గేమ్స్ భాగంగా క్రికెట్ పోటీల్లో అద్నాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సీనియర్ క్రికెటర్ అయిన తండ్రి ఎండి.రియాజుద్దీన్ ప్రోత్సాహంతో కోచ్ లా పర్యవేక్షణలో అద్నానుద్దీన్ క్రికెట్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. హెచ్ సీ ఏ, ఎండీసీఏ క్రికెట్ మ్యాచుల్లో పాల్గొంటున్నారని తెలిపారు.

1న భక్తిశ్రద్ధలతో 4వ ఉర్సే కాజ్మీ

మహబూబ్ నగర్ : ప్రముఖ మత గురువు, హైదరా బాద్ కు చెందిన షహజాదే గౌసే ఆజం హజరత్ అల్లమా పీర్ సయ్యద్ షా కాజీమ్ పాషా ఖాద్రి అల్ మూసావి అల్ జిలానీ రహమతుల్లా అలై 4వ ఉర్సే వేడుకలు హైద రాబాద్ లోని హుసేని ఆలంలో వచ్చే నెల 1వ తేదీన ఉంటుందని బజ్మే అంజుమనే ఖద్రీయ కాజ్మీయ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రి తెలిపారు. జిల్లా కేంద్రం షాసాబ్ గుట్టలోగల హజరత్ మర్దాన్ అలీషా దర్గా ఆవరణలో బుధవారం ఉర్సు పోస్టర్లను దర్గా పీఠాధిపతి సయ్యద్ రజాక్ షాఖాద్రీ, కొత్త కోటకు చెందిన మౌలానా ఆబిద్ హుస్సేన్ , మౌలానా షహదత్ హుస్సేన్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా అలే ముస్తాఫా ఖాద్రి అల్ మారూఫ్ అలీ పాషా ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. 1వ తేదిన సాయంత్రం 5 గంటలకు మూసా ఖాద్రి నివాసం నుంచి దర్గా షరీఫ్ వరకు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. సాయంత్రం 7 గంటలకు వైభవంగా గందోత్సవం వేడుకలు ఉంటాయని తెలిపారు. అనంతరం దర్గాలో చాదర్లు, పూలు సమర్పించి ప్రత్యేక ఫాతిహా నిర్వహిస్తారని తెలిపారు.రాత్రి 11 గంటలకు నాతియా ముసాయిరా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో తెలంగాణతో పాటు దేశం పలు రాష్ట్రాలకు చెందిన శిష్యులు పాల్గొం టారని తెలిపారు. మహబూబ్ నగర్ నుంచి వెళ్లే వారికి ప్రత్యేక వాహ నాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిగతా వివరాల కోసం 9949301171, 9966937506, 8247698195 నంబర్లను సంప్ర దించాలని కోరారు. సమావేశంలో మర్కజి మిలాద్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్రోజ్ షా ఖాద్రి, వాసిఫ్ షా ఖాద్రి, మీర్ షోయబ్ అలీ ,వారిస్‌పాషా,అడ్వకేట్ ఖాజా మైనద్దీన్‌ఖాద్రీ,,ఇలియాస్ ముజాహిద్ ఖాద్రీ, మొహసీన్ ఖాద్రీ , సయ్యద్ అబ్దుల్ ఖుద్దుస్ ఖాద్రి , మొయిజ్ ఖాద్రి, వసీం ఖాద్రి , జీషాన్‌ఖాద్రీ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

రైతు భరోసా నిధులను ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాబర్ట్
- ఎకరాకు 7500 రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేయాలి

నవతెలంగాణ - ఆత్మకూరు

వానాకాలం సీజన్ ప్రారంభం అయి రైతాంగం మొత్తం వ్యవసాయ పనులలో బిజీగా వున్నారని, రైతుల పెట్టుబడికి ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా నిధులను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఆయన బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ, సీజన్ ప్రారంభం అయి వ్యవసాయ పనులు ముమ్మరంగా నడుస్తున్న తరుణంలో, రైతు భరోసా ఎవ్వరికి ఇవ్వాలి,ఏ విదంగా ఇవ్వాలి,అని అభిప్రాయ సేకరణ పేరుతో,సమయానికి రైతు భరోసా నిధులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టటం సరికాదని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీకీ అనుగుణంగా ఎకరాకు 7500 రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేసి ఆదుకోవాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 బ్యాచ్‌కి చెందిన కవిత భర్త వెంకటేష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించారు.ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తోటి విద్యార్థులు అందరూ కలిసి రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో కవిత కుటుం బానికి అండగా ఉంటామని చెప్పారు.కార్యక్రమంలో షర్మిష్ఠ, చంద్రకళ, రాధ,గోనెల నరసింహ,రమేష్, గోపాలకృష్ణ, నాగరాజు, శివ,చంద్రశేఖర్, రాఘవేంద్ర, మనోహర్,బాలరాజు, ఉమాశంకర్ పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



నవతెలంగాణ మదనాపురం

బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలంను ఆపాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు.మదనపురం మండలం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మదనపురం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేశారధీ సందర్భంగా ఎండీ జబ్బార్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకులను కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్నదన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ ఇప్పటికే నాలుగు బ్లాకులు గత బిఆర్ఎస్ పాలలోనే మోడీ ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు అప్పగించిందన్నారు. మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలంపాటలో ప్రక్రియను ప్రారంభించడం అన్యాయమని ఎద్దేవా చేశారు.పైగా సింగరేణినీ ప్రైవేటీకరించబోమని బుకాయించారన్నారు. మోడీ ప్రభుత్వం కోల్ మైన్స్ చట్టాన్నిమినరల్స్ మైనింగ్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ చట్టాలకు సవరణలు చేసిందని,ప్రైవేట్ సంస్థలకు అనుగుణంగా చేసిన ఈ మార్పును పార్లమెంట్లో ఆనాడు బీఆర్ఎస్ సమర్థించిందని వెల్లడించారు.సింగరేణికి చెందిన 22 బొగ్గు బావులలో బొగ్గు నిలువలు అడుగంటుతున్నాయన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ (నగధీకరణ) పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు కట్టబెడుతున్నది విమర్శించారు. అందులో భాగంగానే 28,747 కోట్ల విలువైన ఘనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. రాష్ట్రంలో బిజెపి నుంచి 8 మంది శాసనసభ్యులు ,మరో ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు ఉండి కూడా తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే నోరు మెదపడం లేదని వాపోయారు.ఈనెల 28వ తేదీన వనపర్తి కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొబ్బిలి నిక్సన్, మండల కార్యదర్శి వెంకట్ రాములు, మండల నాయకులు విష్ణు, మనివర్ధన్, మాసన్న,వెంకటేష్,చీర్ల ప్రసాద్, మొగిలి,హమాలీలు మహిళలు.పాల్గొన్నారు.

మొక్కలు నాటండి..
పర్యావరణాన్ని కాపాడండి



నవతెలంగాణ- ఆత్మకూరు

మొక్కలు నాటండి ..పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తున్న కృష్ణసాగర్ ను అభినందించిన రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు అన్నారు. బుధవారం వనపర్తి జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా కార్యదర్శి,స్నేక్ సొసైటీ సభ్యులు చీర్ల కృష్ణసాగర్ పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ ప్రజలను చైతన్య పరచడానికి అలంపూర్ నుండి హైదరాబాద్ దాకా పాదయాత్ర చేస్తున్న కృష్ణసాగర్ గారి పాదయాత్ర నేడు వనపర్తి లోని ఈకో పార్కు దగ్గరికి చేరుకున్నది. సందర్భంగా కృష్ణ సాగర్ సేవా దృక్పథానికి వారు చేస్తున్న ప్రజా చైతన్య ప్రజా మేలుకొలుపు ప్రయత్నానికి వనపర్తి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు ఆయనకు స్వాగతం పలికి ఆత్మీయంగా సన్మానించుకున్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత మనం మన భవిష్యత్తుకు ఆస్తులు సంపద లేకున్న బ్రతకగలరు కానీ భూమి మీద మొక్కలు లేకుంటే ఏ ప్రాణి బ్రతకడానికి అవకాశం ఉండదు అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి పర్యావరణాన్ని సంరక్షించండి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి కృష్ణ సాగర్ చేస్తున్న ఈ ప్రజా చైతన్య యాత్ర ఈ పాదయాత్ర అభినందించదగ్గ విషయమని తెలియజేస్తూ రెడ్ కలర్ జిల్లా సభ్యులు ఆయనకు హృదయపూర్వక అభినందన తెలియజేసి ఆత్మీ యంగా సత్కరించి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అయ్యారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వాములు అని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు సామాజిక సేవకులు డాక్టర్ మురళీధర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు ప్రముఖ కవి, రచయిత, సామాజిక సేవకులు తెలుగు తిరుమలేష్ రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు గొన్నూరు యాదగిరి,శ్యామ్ , గాయకులు సత్తార్ ,నాగరాజు ,ఎం వాలేశ్వర్ జి వెంకటయ్య,కేకే మూర్తి,ఎస్ విశ్వనాథ్ ,గణేష్,భాను రాము పాల్గొన్నారు.

జూలై 7వ మాదిగల ఆత్మగౌరవ కవాతు

- జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు



నవతెలంగాణ - మదనాపురం

జూలై 7వ తేదీన 30 వ ఆవిర్భావ సందర్భముగా వరంగల్ లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయ వంతం చేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు అన్నారు .వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మదనాపురం మండల కేంద్రంలో ఆయా గ్రామాల మాదిగలతో సమావేశమై మాట్లాడారు.ఈ కవాతు మాదిగల ఆత్మగౌరవనికి ప్రతీకగా ప్రతి ఒక్క మాదిగ చూడాలన్నారు. లక్షలాది మంది మాదిగలు హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా గ్రామకమిటీల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకత్వం గ్రామగ్రామాన తిరిగి నూతన కమిటీలను నిర్మాణం చేసి, జెండా గద్దెలు ఏర్పాటు చేసి మాదిగల కవాతుకు సన్నద్ధం చేయాలన్నారు.అనంతరం మదనాపురం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎనుముల వెంకటేశ్వర్లు మాదిగ ఎంపికవ్వగా,మండల కో కన్వీనర్లు సంతోష్,అక్షయ, గోదాం మహేష్,కొమ్ము శివకుమార్,సాయి కుమార్,శివరామ్,సోషల్ మీడియా కన్వీనరును నియమించారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా సమన్వయ కర్త గందం గట్టయ్య,సీనియర్ నాయకులు రాములు,చెన్నకేశవులు,మహేష్,మండల దండోరా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ వనపర్తి రూరల్

మాదకద్రవ్యాల బారినపడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబీ అన్నారు జూన్ 26న ప్రపంచ మాదకద్రవ్యాల అక్రమ రవాణా దినోత్సవాన్ని పోలీస్ జిల్లా సంక్షేమ దాఖలు సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించి నటువంటి భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి హజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలను ఒకసారి వాడి చూద్దామని నేను బానిస కానని అనుకొని మొదటి సారి వాడతారని తిరిగి ఇంకొకసారి అని మొదటిసారి చేసిన తప్పుని తిరిగి తిరిగి చేయడం వల్ల బానిసలై తన జీవితంతో పాటు తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు చిద్రం అయిపోతాయన్నారు. అందుకే యువత ఒక్కసారి కూడా సిగరెట్ గుట్కా పాన్ మసాలా గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని ఆయన పిలుపునిచ్చారు. యువత గొప్ప కలలుకని వాటి సహకారానికి పాటుపడాలని ఆయన కోరారు జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిసిన ఉత్పత్తి చేసిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాల వాడకం నుండి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చెడు అలవాట్లకు గురి కావద్దని ఆమె అన్నారు. ఎవరైనా తమ ఇంట్లో కానీ స్నేహితులతో కానీ చెడు అలవాట్లకు గురి అవుతుంటే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని ఆమె తెలిపారు. యువత భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల జీవితాల్లో పెను విషాదాన్ని నింపుతాయి అనే నిజాన్ని మరిచిపోవద్దని ఆమె హితవు పలికారు. మాదకద్రవ్యాల ఫ్రీ జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దాలని తద్వారా రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆమె అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినది మన భారతదేశం అని అందువల్ల యువత మాదగద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందని అందుకే యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తప్ప ఎప్పటికీ మాదకద్రమైన జోలికి పోవద్దని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు మాదకద్ర అబ్బాయిల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తమ పాటల రూపంలో వినిపించి ఆకట్టుకున్నారు అనంతరం బాలుర కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు విద్యార్థుల భారీ ర్యాలీని కలెక్టర్ ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు ఎస్పీ తేజ రామదాసు జిల్లా సంక్షేమ అధికారుల లక్ష్మి ఇతర జిల్లా అధికారులు పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు

జూనియర్ కళాశాల నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు ర్యాలీ

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు వైపు బాటలు వేసుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించు కొని వనపర్తి పట్టణంలోని బాయ్స్ జూనియర్ కళాశాల నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ ఎస్పి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జీవితాలు చిత్తు చేసుకోవద్దని యువత మాదకద్రవేయులకు దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని ఆమె అన్నారు. ప్రభుత్వం నిషేధించిన మాదకద్రవ్యాలు సమూలంగా నిర్మూలించడంలో యువత పోలీసుల సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని ఆమె కోరారు. వనపర్తి జిల్లాలోని అధికారులు అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ డిఎస్పి వెంకటేశ్వరరావు వర్టికల్ ఇన్చార్జి డీఎస్పి కృష్ణ కిషోర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్మర్ ముని, వనపర్తి సిఐ కొత్తకోట సిఐ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోని పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు బుధవారం కలెక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగా వారితో కలిసి వనపర్తి కొత్తకోట మున్సిపాలిటీలో పర్యటించి పారిశుధాన్ని పరిశీలించారు. శానిటేషన్ సిబ్బంది హాజరుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురపాలికల పరిధిలో ప్రధాన మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆయన ఆదేశించారు. కాలువల్లో నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూసుకోవాలని వనపర్తి పురపాలిక పరిధిలో గాంధీచౌక్ ప్రాంతాల్లో ఉన్న ప్రధాన మురుగు కాలువ కొత్తకోట పురపాలక పరిధిలోని బస్టాండ్ ప్రాంతాల్లో ఉన్న ప్రధాన కాలువల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. శానిటేషన్ సిబ్బంది మురుగు కాలువలను శుభ్రపరిచే సమయంలో గ్లౌజ్ , బూట్లు ధరించాలని అన్నారు పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని వనపర్తి లోని పాత యూకో బ్యాంకు దగ్గర కొనసాగుతున్న భేటీ రోడ్డు పనులను వీలైనంత త్వరగా పూర్తి చయాలని రహదారులపై మలుపుల దగ్గర సేఫ్టీ లైన్స్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు అనంతరం శ్రీనివాసపురంలో ఉన్న నర్సరీని కొత్తకోట పట్టణంలో ఉన్న నర్సరీని కలెక్టర్ పరిశీలించారు నర్సరీలలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు నర్సరీలలో ఉన్న పెద్ద మొక్కలను అవసరమైన చోట నాటించేందుకు ప్రాణాలికల సిద్ధం చేయాలని మున్సిపల్ ఏఈలకు సూచించారు వకింగ్ వేలు సహా టౌన్ లో మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి వేగంగా పూర్తి చేయాలని ఆయన అన్నారు కొత్తకోట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్మాణ చివరి దశలో ఉన్న యూత్ భవనాన్ని పరిశీలించి వారం రోజుల మిగతా పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో యాదయ్య మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ వనపర్తి రూరల్

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు జీవో ఆర్టి నెంబర్ 10 37 ఉపసంహరించుకోవాలని కనీస వేతనం నూతన పీఆర్సీ లో 26000 ఇవ్వాలి అని అంతలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా శానిటేషన్ సిబ్బందికి 21000 ఇతరులకు 23 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మర్రికుంట నుండి ప్రదర్శనగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ కు కోరికలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట అంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జీవో ఆర్టి నబర్ 10 37 ఉపసంహరించాలని నూతన పీఆర్సీ లో కనీస వేతనం26,000గా నిర్ణయించి ఇవ్వాలని తెలిపారు. అంతలోపు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ లో శానిటేషన్ కార్మికుల వలె కనీస వేతనం 26,000గా నిర్ణయించి ఇవ్వాలని, ఇతరులకు 23000 ఇవ్వాలని వారిని పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. జీవో ఆర్టి నెంబర్ 60 ,6 3 ప్రకారం కేటగిరిల వారిగా వేతనాలు ఇవ్వాలని వారు కోరారు గత 20 25 ఏళ్ళుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించి థర్డ్ పార్టీ కాంటాక్ట్ పద్ధతి ద్వారా నూతన కార్మికులను తీసుకునేఆలోచన ఉపసంహరించాలని అట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నేడు అమల వుతున్న గ్రూపుల పద్ధతిలో నేరుగా మున్సిపల్ కమిషనర్ ద్వారా వేతనాలు ఇచ్చే పద్ధతిని కొనసాగించాలన్నారు. లేనిచో కాంట్రాక్టర్లకు కమిషన్ల పేరుతో దోచిపెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మద్దిలేటి ,వనపర్తి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు యాదగిరి, బాలు, విజయ్ ,మన్యం వెంకటమ్మ, పెబ్బేరు మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు భగవంతు, గంధం రాములు గంగన్న బక్కన్న రాజు, కొత్తకోటమున్సిపల్‌వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి ,బాలరాజు, మహేష్ ,మద్దిలేటి జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాల లోని కార్మికులు పాల్గొన్నారు

అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలి



నవతెలంగాణ వనపర్తి రూరల్ /పెబ్బేరు

గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు మండల అభివృద్ధి అధికారులు ఎంపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ద్యం ఉపాధి హామీ స్వచ్ఛభారత్ హరితహారం కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని పకడ్బందీగా అమలు జరిగేందుకు ప్రత్యేక అధికారులు వారంలో మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో మల్టీ వర్కర్స్ ల హాజర రిజిస్టరు మురికి కాలువల నిర్వహణ రిజిస్టర్ తాగునీటి ట్యాంకుల శుభ్రం చేసే రిజిస్టర్ మూడు తప్పకుండా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. దోమలను నివారించి పారిశుద్ధ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తే డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి వ్యాధులు అరికట్టవచ్చునని ఆయన అన్నారు. మిషన్ భగీరథ నల్లాల సర్వే పూర్తి అయినట్లు ప్రతి గ్రామ పంచాయతీ నుండి ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిందిగా ఆయన ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఎవరికైనా మరుగుదొడ్లు అవసరం ఉంటే లబ్దిదారులను గుర్తించి పంచాయతీ సెక్రెటరీ ద్వారా ఆన్లైన్లో నమోదు చేయించాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ కింద చేప చెరువులు నీటి కుంటకు ఏర్పాటుకు రైతులను అవగాహన కల్పించి ఆసక్తి ఉన్నచోట కుంటలు పూర్తి చేయించాలని ఆయన సూచించారు. ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకొ వడం జరిగిందని, లక్ష్యం పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతి పాదికన చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీకి ఉన్న రోడ్లకు ఇరువైపులా పెద్ద మొక్కలు నాటించాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లేఅవుట్లు ఎన్ని ఉన్నాయన్నారు. 10శాతం ల్యాండ్ ఎంత వారి పూర్తి నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. లే అవుట్లలోని 10 శాతం భూమిలో పల్లె ప్రకృతి వనాలు పట్టణ ప్రకృతి వనాలు పెట్టాలని సూచి ంచారు. అన్నిచోట్ల ఆరు అడుగుల మొక్కలు నాటేం దుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక మంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ ,జడ్పీ సీఈవో యాదయ్య ,డిఆర్డిఏ పిడి ఉమాదేవి ,డిపిఓ కే రమణమూర్తి ,మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంపీవోలు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జులై ఒకటో తేదీ నుండి అమలు కానున్న నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి దశలవారీగా ముగిసినటువంటి శిక్షణ తరగతులకు ముగింపు రోజు జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి అధికారులకు మరియు సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నటువంటి కొత్త చట్టాలపై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందని ఆమె అన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్షా అధినియం 2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమన్నారు. కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలని తపన ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్ల పై పూర్తి అవగాహన అవసరమని అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదుల స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చునని ఆమె అన్నారు. అరెస్టు వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి ఆమె వివరించారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదని అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవల ందించేందుకు వీలగా ఉంటుందని అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు కొత్త చట్టాలను నేర్చుకోవాలని ఆమే సూచించారు. జిల్లావ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు సిబ్బందికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడంలో సమన్వయ అధికారిగా వ్యవహరించిన డిఎస్పి కృష్ణ కిషోర్,భాష ఏఎస్ఐ మూర్తి హెచ్ సి పోలీస్ అధికారు ఉన్నారు.

కేంద్రం ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వనపర్తి రూరల్



కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలని సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని సింగరేణికి నేరుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ 28న వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రదర్శన ధర్నా నిర్వహిస్తున్నామని అయన అన్నారు బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నది సింగరేణి కంపెనీని కూడా ప్రైవేటు సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించిందని తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అని ఆయన అన్నారు సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రైవేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నదని ఇప్పటికే నాలుగు బ్లాకులను గత బిఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు అప్పగించిదని మన రాష్ట్రం నుండి బొగ్గు గణేష్ కంపెనీ బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయమని ఆయన అన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి ముఖాయించారని దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి వేలం వేశారని క్రమంగా సింగరేణి సంస్థ బలహీన పడి దాని మీద ఆధారపడి నటువంటి ప్రజలు బుగ్గిపాలు అవుతారని, కార్మికులు అన్యాయానికి గురయ్యే అవకాశం ఏర్పడిందన్నారు. సిరుల తల్లిని సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే భారీ ధర్నాలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

ఆస్పత్రి కార్మికులకు వేతనాలు పెంచాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనాల పెంపు కొరకై కాంట్రాక్టర్ల అవినీతి కార్యక్రమాలపై జూలై మూడవ తేదీన చలో బియ్యం వైద్య విద్య సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం జరుగుతుందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఎంసిఎచ్ విభాగంలో పారిశుద్ధ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పరదర్శకంగా అందడం లేదని అందులో కాంట్రాక్టర్ల చేతివాటంతో కార్మికుల తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి 15600 నుండి ఈపీఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ ఫోను 13600 నేరుగా కార్మికుని ఖాతాలో జమ కావాల్సి ఉందని ప్రభుత్వ వైద్యరంగము లో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి అమలు అవుతున్న థర్డ్ పార్టీ ఏజెన్సీ కింద పనిచేస్తున్న పారిశుద్ధ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల మాత్రం అమలు కాకపోవడం సూచ నియమన్నారు. అప్పటి డిఎంఈ కాంట్రాక్టర్లకు దోచి పెట్టే విధంగా దొడ్డిదారిన తప్పుడు సర్కులర్ విడుదల చేసి కార్మికులకు తీవ్రమైన తీవ్రమైన అన్యాయానికి గురి చేశారని ఆయన అన్నారు.ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26వేలకు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వైద్య విద్యా సంచాలకుల కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి ఆసుపత్రి కార్మికుల పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి జి గోపాలకృష్ణ ,తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కుమ్మరి జిల్లా నాయకులు దేవానంద్, ఎంసిహెచ్ విభాగ కార్మికులు మోహన్ నాయక్ ,అనిల్,భరత్, రవి, ఆంజనేయులు, మహేష్, ఉషా, లక్ష్మీ ,కవిత, రాణి, నాగమణి, ప్రేమకుమారి, అరుణ తదతరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com



పాల బిల్లులు రాక రోడ్డు ఎక్కిన రైతులు

- పాలు పారబోసి నిరసన వ్యక్తం

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఐదు నెలల నుండి పాల బిల్లులు అందటం లేదని విజయ డైరీ పాల రైతులు కన్నెర్ర చేశారు. బుధవారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని పోచమ్మ చౌరస్తాలో పాల రైతులు పాల క్యాన్లతో రోడ్డుపై బైఠాయించి పాలు రోడ్డుపై పారబోసి నిరసన వ్యక్తం చేశారు. ఐదు నెలలుగా బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఒక్కో రైతుకు రూ.50వేల నుండి దాదాపు లక్ష వరకు పెండింగ్ బిల్లు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు డైరీలకు పాలు పోస్తే నెల నెల బిల్లులు చెల్లిస్తున్నారు కానీ ప్రభుత్వ విజయ డైరీని నమ్ముకుని పాలు పోస్తే రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా కేవలం కొండారెడ్డిపల్లి, తాండ్ర గ్రామాల్లో మాత్రమే బిల్లులు సకాలంలో అందజేస్తున్నారని రైతులు ఆరోపణ చేస్తున్నారు. ఆ రెండు గ్రామాలకు ఎలా సాధ్యమైతుందని మిగతా గ్రామాల రైతులకు బిల్లులు చెల్లించడానికి ఎందుకు సాధ్యం అవ్వటం లేదని ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపై బైఠాయించిన విషయాన్ని తెలుసుకున్న ఎస్సై లెనిన్ ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని పెద్ద మనసు చేసుకొని ధర్నా విరమించాలని పాడి రైతులను కోరడంతో ధర్నా విరమించారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని పై అధికారులతో చర్చించి న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలసీతలీకరణ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, రైతులు నడింపల్లి రమేష్ గౌడ్, శేఖర్, జంగి రెడ్డి, సంతోష్ రెడ్డి, రామకృష్ణ, మల్లయ్య, పర్వతాలు, ప్రభాకర్, బాల్నారి, జంగయ్య, కుమార్, ఎల్లయ్య యాదవ్, తోళ్ల లింగమయ్యా తదితరులు పాల్గొన్నారు.

చెంచు నాగన్న శవానికి పోస్టుమార్టం

- ఫిర్యాదు చేసిన తనయుడు సలేశ్వరం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం మొలచింతపల్లి గ్రామంలో అత్యంత పాశవిక దాడికి గురైన చెంచు మహిళ ఈశ్వరమ్మ మామ చెంచు నాగన్న మృతుడు వయసు 48 ఈనెల జూన్ 4న మరణించాడు. అయితే మృతుని తనయుడు సలేశ్వరం సోమవారం కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో జిల్లా పోలీస్ రెవెన్యూ అధికారుల ఆదేశంతో బుధవారం కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు, తహసిల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో భూమిలో పాతిపెట్టిన శవాన్ని వెలికి తీసి జిల్లా వైద్య అధికారులు పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నాగరాజు మాట్లాడుతూ చెంచు నాగన్న మరణం సాధారణ మరణం కాదని కొట్టి చంపారనే అనుమానంతో నాగన్న తనయుడు సలేశ్వరం పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. కాబట్టి నాగన్న శవాన్ని వెలికితీసి జిల్లా వైద్య అధికారులు పోస్టుమార్టం నిర్వహించారు. తదుపరి వివరాలు మాకు తెలిసిన వెంటనే వివరిస్తామన్నారు.

చత్రపతి సాహు మహారాజ్ జయంతి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలో గల గిరిజన కళాశాల హాస్టల్ విద్యార్థులతో బుధవారం చత్రపతి సాహు మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి.దాస్ మాట్లాడుతూ పేద వర్గాలకు హాస్టల్ వసతి అలాగే పాఠశాలలను స్థాపించారని భారతదేశంలో మొట్ట మొదటిసారి ఆయన కొల్లాపూర్ సంస్థానంలో రాజుగా ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ, బీసీ పేద వర్గాలకు 50శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించారని పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమన్వయం చేశారని అంటరాని వ్యవస్థను రూపుమాపడం కోసం ఆయన ఒక దళితుడికి హోటల్ పెట్టించారని, మహిళలకు కుట్టు మిషన్లు, అన్ని రంగాలలో రాణించే విధంగా తోడ్పాటును అందించారని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు స్కాలర్షిప్ అందించారని బాబా సాహెబ్ అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రికకు సహాయం చేశారని చత్రపతి సాహు మహారాజ్ స్ఫూర్తితోనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనిల్, మధు, రాజేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని లటుపల్లి గ్రామంలో చాకలి సుందరమ్మ చనిపోయారు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నేతలు వారి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మారేపల్లి చంద్రగౌడ్, గడ్డం రామచంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ.జహంగీర్, ముద్దం పర్వతయ, చాకలి నిరంజన్, చాకలి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్యునికి ఘన సన్మానం



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ స్థానిక శ్రీ దత్త డెంటల్ ఆస్పత్రి దంత వైద్యులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ఈనెల 22న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి హైదరాబాదులో వేకప్ తెలంగాణ ఆంగ్ల పత్రిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఇంప్లాంట్స్ సర్జరీలో 2024 బెస్ట్ ఇన్ ప్లాంటలాజిస్ట్‌గా రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రకుమార్ అవార్డు అందజేసిన సందర్భంగా బుధవారం తన నివాసంలో స్థానిక కొల్లాపూర్ వైద్యులు ఘనంగా సన్మానం చేసి అభినందించారు. డాక్టర్ శ్యాంప్రసాద్ భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక వైద్యులు కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ బిల్లా యాదగిరి, డాక్టర్ రమేష్, డాక్టర్ జయచంద్ర ప్రసాద్ యాదవ్, డాక్టర్ దిలీప్, డాక్టర్ షాహిద్, డాక్టర్ సూర్య నాయక్, ఫార్మసిస్ట్ జీకే.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే పట్టణ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ డెవలప్మెంట్ వర్క్స్ గురుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే వర్ష కాలంలో పట్టణంలో ఎలాంటి సమస్య ఉండకుండా చూడాలని అధికారులని సూచించారు. డెవలప్‌మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల మరమ్మత్తుల, ఫుట్ పాత్ గురించి.. ఎలాంటి సమస్య రాకూడదని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అలాగే ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకరావాలన్నారు. తక్షణమే సమస్య పరిష్కారించాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ మున్సిపల్ కమిషనర్, అధికారాలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

- కలెక్టర్ బడావత్ సంతోష్
- మలేరియా, డెంగీ నివారణకు పటిష్ట చర్యలు
- ప్రతి శుక్రవారం డ్రై డే గా మార్చాలి

నవతెలంగాణ-కందనూలు

సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలని కలెక్టర్ బడావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ బడావత్ సంతోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్‌తో కలిసి సీజనల్ వ్యాధులపై, వైద్యాధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ సమయంలో దోమలు, ఈగలు, వైరస్, బ్యాక్టీరియా వ్యాప్తిచెంది సీజనల్ వ్యాధులు



ప్రబలే బెడద ఎక్కువ ప్రజలపై ప్రతాపం చూపుతాయన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే టైఫాయిడ్, మలేరియా, డెంగీ, డయేరియా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులను నిరోధించవచ్చన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా నుండి గ్రామస్థాయి వరకు పారిశుద్ధ కార్మికులు, వైద్య, అంగన్వాడీ వర్కర్లు ఏఎన్ఎంలు, ఆశ, ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి, వారి ఇంటి పరిసరాలను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుద్యం పనులు నిర్వహిస్తూ ఉండాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డేపై ప్రజలకు అవగాహన కల్పించాలని అంగన్వాడీ, ఆశా వర్కర్ల ను భాగస్వాములు చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్‌లు క్షేత్రస్థాయి లో పర్యటించి పారిశుధ్య పనులు, డ్రైనేజ్ వ్యవస్థలు డ్రై డేను పర్యవేక్షించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఇంటింటికి తిరిగి ప్రతిరోజు సమావేశాలు నిర్వహించాలి. గ్రామాలలో వాన నీటి గుంతలు ఉండరాదు, ఎక్కడైనా మురికి నీటి, మంచినీటికి అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమా లు చేపట్టాల న్నారు. ప్రతి మండలం, గ్రామాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, ప్రతి రోజు గ్రామాలలో ఫాగింగ్ చేయాలని డీపీఓని ఆదేసించినారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీపీఓ కృష్ణ, పీడీ డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు, 4 మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు బానిస కావద్దు : కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

యువత మాదకద్రవ్యాలకు బానిస కావద్దని అందువల్ల యువత జీవితాన్ని కోల్పోతుందని కలెక్టర్ బడావత్ సంతోష్ అన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని జిల్లా పోలీస్, జిల్లా సంక్షేమ శాఖలు సంయుక్తంగా నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్ మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీనీ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు ఎస్పీ రామేశ్వర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని గాయత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణలతో కలిసి మాదకద్రవ్యాల వాడకం అనర్థాలపై అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ర్యాలీని పోలీస్ స్టేషన్ నుండి శ్రీపురం చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లితండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు. ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితంతో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఆ ఒక్కసారి కూడా సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు. యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలని కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిసిన, ఉత్పత్తి చేసిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. జీవితాన్ని మలుచుకునే ఈ వయసులో మాదకద్రవ్యాలకు బానిస కావటం వల్ల జీవితం నాశనం అవుతుందన్నారు. యువత కుటుంబానికి అండగా నిల బడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర జిల్లా అధికారు లు, పోలీస్ శాఖ అధికారులు, సఖి కో-ఆర్డినేటర్ సునీత, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్చంపేట : యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అచ్చంపేట పోలీస్ డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. మత్తు పదార్థాల నివారణ దినోత్సవం సందర్భంగా అచ్చంపేటలో విద్యార్థులతో పోలీస్ శాఖ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డిఓ మాధవి, సీఐ రవీందర్, ఎస్సై రాము, తదితరులు ఉన్నారు.

వంగూరు : మండల కేంద్రంలో ఎస్సై పి.మహేందర్ బాలుర ప్రభుత్వ పాఠశాల, కాలేజీలో అవగాహన కల్పించి, మండలంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చివరస్తాలో మనోహరం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. మారకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ చారి చెన్నకేశవులు పాఠశాల కళాశాల సిబ్బంది విద్యార్థులు ఏఎస్ఐ అంజయ్య పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల : నేషనల్ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా ఎస్సై లెనిన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల చేత అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై నాగ శేఖర్ రెడ్డి డ్రగ్స్ గంజాయి నిర్మూలపై విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రవి, అంజి, మద్దిలేటి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మాదక దవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్సై రామన్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, స్థానికులు, పోలీస్ సిబ్బంది పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ దాకా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, మాజీ సర్పంచ్ కోట్ల సురేందర్, హనుమంతు, లాయర్ బాలస్వామి, వార్డు మెంబర్ కుమార్, ఎర్ర శీను, వెంకటయ్య, డాక్టర్ మల్లయ్య ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఇంటర్నేషనల్ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ స్టేషన్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు కాలేజీ విద్యార్థుల చేత మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు కళ్యాణ్, ఆంజనేయులు, సరిత, కాలేజీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా బుధవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో పోలీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై నరేందర్ రెడ్డి, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఊరుకొండ : అంతర్జాతీయ మాలగద్రవ్యాల నిర్మూలన దినోత్సవంలో భాగంగా బుధవారం ఎస్సై వీరబాబు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల వెంబడి మాదకద్రవ్యాలను నిర్మూలించాలని మండల పరిషత్ విద్యార్థులతో సహా భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకోజీ, మల్లేష్, కృష్ణ, ఉపాధ్యాయ బృందంపాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- బత్తుల వెంకటేశ్వర్లు, వెంకట్ రాములు

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో దాదాపు రూ.60వేలు మంది గ్రామపంచాయతీ కార్మికులు, అదేవిధంగా పట్టణాలలో మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలలో వైకుంఠధామాలు తదితర పనుల్లో శ్రమిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. పట్టణాలలో మున్సిపల్ కార్మికులు పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు తదితర విభాగాల్లో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం చేసిన పనికి వేతనాలు ఇవ్వకుండా కార్మికులచే పనిచేస్తూ వారి కష్టాన్ని దోచుకుంటున్నారని వేతనాలు అడిగితే బడ్జెట్ లేదని సాకు చెబుతున్నారన్నారు. కావున పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని బుధవారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి, అనంతరం కలెక్టర్ బడావత్ సంతోష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకట్ రాములు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో మున్సిపాలిటీలలో పని చేస్తున్న వారు అత్యధికలు దళితులు బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు పనిచేస్తున్నారు మీరు రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో గత ఆరు నుండి ఏడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వీరికి నెలకు రూ.8,500 వేతనాన్ని ఒక కార్మికుడికి చెల్లించాలి. కానీ ఈ వేతనంలో గ్రామపంచాయతీలలో ప్రజల అవసరాల మేరకు అదనంగా కార్మికులను నియమించి పాత కార్మికుల



జీతాలను అదనపు కార్మికులకు కలిపి పంచి ఇవ్వడంతో నెలకు రూ.3,500 నుండి 4వేల వరకు మాత్రమే ఒక కార్మికునికి వస్తున్నది చాలీచాలని వేతనాలతో అప్పులు చేసుకొని బతకాల్సిన పరిస్థితిలో గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారన్నారు. అదేవిధంగా పట్టణంలో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. స్పందించిన కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, డి.ఈశ్వర్, సీఐటీయూ జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య, లింగస్వామి, చిట్టెమ్మ కురుమయ్య, బాలస్వామి, సైదులు, వేమయ్య, బాలస్వామి, బాలరాజు, సుల్తాన్, గణేష్, రాజు, లక్ష్మయ్య, శాంతయ్య, తిరుపతయ్య వెంకటరెడ్డి, మైబూస్, గొర్ల స్వామి, అలివేల, కృష్ణమ్మ, రేణుకమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకం జీరో బిల్లు రానివారు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించండి

- విద్యుత్ ఏఈ శాంతన్ తేజ

నవతెలంగాణ-తెలకపల్లి

ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ జీరో బిల్ రాని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని విద్యుత్ ఏఈ శాంతన్ తేజ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లేటప్పుడు ప్రజా పాలన దరఖాస్తు సంఖ్య, రేషన్ కార్డు నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, విద్యుత్ బిల్లు, యూనిక్ సర్వీస్ నెంబర్‌తో పాటు ఓటీపీ కోసం పనిచేస్తున్న మొబైల్ నెంబర్ తీసుకువెళ్లి సవరణలు చేసుకొని గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధి పొందాలని వారు కోరారు.

ఈర్ల వెంకటయ్య పదవి విరమణ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని వట్టెం జడ్పీహెచ్ఎస్ బాయ్స్‌లో పనిచేస్తున్న ఈర్ల వెంకటయ్య స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు బల్మూరి రామచంద్ర రావు, పీఆర్‌టీయూ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు దొడ్ల సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, జీహెచ్ఎం రాజయ్య, బిజినపల్లి మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ మండల అధ్యక్షులు బాబురావు, తిమ్మాజీపేట మండల అధ్యక్షులు రమేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఎన్ని ఉన్నప్పటికీ సమస్యల సాధనలో తనదైన శైలిలో దూసుకు పోయే సంఘం కేవలం పీఆర్‌టీయూ మాత్రమేనని. ఇలాంటి సంఘాన్ని ఎందరో కార్యకర్తలు, మరెందరో నిబద్ధతగల నాయకులు కష్టపడి ఈరోజు ఈ స్థాయికి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈరోజు పదవి విరమణ పొందిన వెంకటయ్య గతంలో తెలకపల్లి మండల బాధ్యతలను నిర్వర్తించారని గుర్తు చేశారు. వేదికపైనున్న కొత్తగా పదోన్నతి పొందిన వివిధ పాఠశాలల గజిటెడ్ హెడ్మాస్టర్లను అభినందించారు. ఇక పైన కూడా సంఘాన్ని ఇదేవిధంగా ఆదరించి విద్యావ్యవస్థకు ఉపాధ్యాయ లోకానికి మేలు చేసే విధంగా సభ్యుల మద్దతు ఉండాలని ఆకాంక్షించారు.



ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలి

- వ్య.కా.స. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్
- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ- తెలకపల్లి

పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా గ్రామాలలో కూలీ రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్రి ప్రసాద్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని యోగా



భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు వ్యవసాయ కార్మిక సంఘం అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి శిక్షణ తరగతుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ కూలీలకు తక్షణమే కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు పనిముట్లు, పెండింగ్ బిల్లులు సకాలంలో అందించాలని కోరారు. మేట్లకు గుర్తింపు కార్డులు జారీ చేసి కనీస వేతనాలు నెలకు రూ.26వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ, అధ్యక్షులు చింత ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాలస్వామి, జిల్లా నాయకులు నందిపేట భాస్కర్, నాగరాజు, కోణాపురం వెంకటయ్య, రామకృష్ణ ,కాశన్న, మేట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షుడు లాలుగౌడు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాస్ లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి పట్టుబడిన వెల్దండ ఎస్సై

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల ఎస్సై రవికుమార్ గౌడ్‌ను ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. డిండి మండలం శేషాయికుంట గ్రామానికి చెందిన దేరంగుల వెంకటేష్ కల్వకుర్తిలో నివాస ముంటు గ్రానైట్ వ్యాపారం చేస్తుండేవాడు. వెంకటేష్ గ్రానైట్ వ్యాపారం నిమిత్తం జిలిటన్ స్టిక్స్ కొనుగోలు చేయగా పోలీసుల తనిఖీలలో పట్టుబడ్డాడు. దీంతో వెంకటేష్‌పై కేసు నమోదు చేయకుండా ఉండేందుకుగాను తనకు రూ.50వేల లంచం ఇవ్వాల్సిందిగా మధ్యవర్తి కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రి 102 వాహన డ్రైవర్ విక్రమ్ గౌడ్ ఫోన్ ద్వారా మాట్లాడి బేరం కుదుర్చుకున్నారు. అనంతరం వెంకటేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వెంకటేష్ ఫిర్యాదుపై పలుమార్లు ఏసీబీ అధికారులు విచారణ చేసి సోమవారం రాత్రి కల్వకుర్తిలోని ఓ ఆస్పత్రి వద్ద మధ్యవర్తి విక్రమ్ గౌడ్‌కు రూ.50వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు



రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే సమయంలో వెల్దండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవికుమార్ గౌడ్‌ను సైతం ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఎస్సై రవికుమార్ గౌడ్, విక్రమ్ గౌడ్‌లను మంగళవారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో మహబూబ్‌నగర్ ఏసీబీ కార్యాలయానికి తరలించారు.

పొలం పంచాయతీలో అన్యాయంగా నా ట్రాక్టర్ పోలీస్ స్టేషన్‌లో ఉంచాడు..

వెల్దండ ఎస్సై రవికుమార్ గౌడ్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం తెలుసుకునీ వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ప్రవీణ్ అనే యువకుడు మంగళవారం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపాడు. నాకు వారసత్వంగా వచ్చిన భూమిలో నేను విత్తనాలు వేస్తుండగా అన్యాయంగా నన్ను అరెస్టు చేసి నాపై కేసు నమోదు చేయడంతో పాటు నా టాక్టర్ గత నెల రోజులుగా పోలీస్ స్టేషన్‌లో ఉంచి నన్ను ఇబ్బందులకు గురిచేసాడని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నాపై కేసు కాకుండా ఉండాలంటే నాకు రూ.2లక్షలు ఇవ్వాలని ఎస్ఐ అడిగినట్లు జంగిలి ప్రసాద్ ఆరోపించారు. ఇప్పటికీ నా ట్రాక్టర్ పోలీస్ స్టేషన్‌లోనే ఉందని దానిని సీజ్ చేసి కోర్టుకు పంపించకుండా పోలీస్ స్టేషన్‌లోనే ఉంచుకొని నన్ను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని కోరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

రూ. 26 వేల వేతనం చెల్లించాలి



- సీఐటీయూ, ఔట్‌సోర్సింగ్ కార్మికులు

నవతెలంగాణ - నారాయణపేట

మున్సిపల్ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ,ఉద్యోగ కార్మికులకు ప్రభుత్వం త్వరలో ప్రకటించబోయే నూతన పీఆర్సీలో కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి చెల్లించాలని ఔట్సోర్సింగ్ కార్మికులు మున్సిపల్ కమిషనర్ సునీతకు బుధవారం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు తమ సమ స్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని తెలంగాణ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకులు జె.హన్మంతు, కే సాయిలు కోరారు. పీఆర్సీ వేసే లోపు ఆంధ్ర ప్రదేశ్ మాదిరిగా తెలంగాణలో కనీస వేతనం రూ.21 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులు నారాయణ, గణేష్ దయానంద్ , రాజు, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందెన్‌పల్లి గ్రామానికి చెందిన గొల్ల బీంషప్పకు చెందిన ఆవు గత సంవత్సరం జున్ నెలలో పోలం వద్ద విద్యుదాఘాతంతో మృత్యువాత పడింది. ఆవు చనిపోతే అట్టి రైతుకు నష్ట పరిహారం కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాములు యాదవ్‌తో కలసి గొల్ల బింషప్ప నారాయణ పేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి అట్టి దరఖాస్తును వెంటనే పై అధికారులకు పంపడంతో విద్యాశాఖ ద్వారా బుధవారం జిల్లా కేంద్రంలోని డీఈ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న సీనీయర్ అసిస్టెంట్ జె.మల్లేశం 40 (నలభై) వేల చేక్కును రైతు గోల్ల బీంషప్పకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు రాములు యాదవ్ , మండలఉపాధ్యక్షుడు విరన్నగౌడ్ , గొల్లభీమ్‌షప్ప పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్

నవ తెలంగాణ - నారాయణపేట

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సత్య నారాయణ చౌరస్తా, సావర్కర్ చౌరస్తా మీదుగా ఎస్పీ కార్యాలయం వరకు మాదకద్రవ్యాలు నిరోధం అనే అంశంపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు ఈ అవగాహన ర్యాలీని కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. ఒక్క రోజు ర్యాలీ నిర్వహించి మరిచి పోకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించాలని కోరారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో మంచి ఆశ యాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వాటిని పూర్తిగా అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెడు వ్యాసనాలకు బానిసైతే వారి కుటుంబాలు చిన్నా భిన్నం కాక తప్పదని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అవ గాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్ వైపు ముందుకు సాగాలన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదక ద్రవ్యాలు సమూ లంగా నిర్మూలించటలో యువత పోలీసు వారికి సహకరిం చుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణిం చడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అల వాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని సూచించారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల సమాచారాన్ని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ నం. 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446కి సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.అనంతరం అంత ర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం ప్రచార పోస్టర్లను జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా , దుర్వినియోగం పై జరుగు తున్న పోరా టంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని , డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేస్తానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. చివరగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ వాడ కానికి వ్యతిరేకంగా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులు సంత కాల సేకరణ చేపట్టారు. ఈ అవగాహన ర్యాలీల్లో జిల్లాలోని అధికారులు ఆర్డీవో మధుమోహన్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డీఎంహెచ్ ఓ కే.సౌభాగ్య లక్ష్మి, డీడబ్ల్యూఓ నర్సింగ రావు, డీఆర్డీఓ రాజేశ్వరి, జీసీడీవో పద్మనలిని, డీపీఆర్ఓ ఎంఏ రషీద్, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి సోమ నర్సయ్య, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.



నారాయణపేటలో..

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

కోస్గి : యువతీ, యువకులు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ నరేష్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు.. విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, అనర్థాలు తదితర విషయాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి వాడటం వల్ల శారీరక, మానసిక ,ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, వాటికి బానిసలు కారాదని తెలిపారు. మండలంలో ఎక్కడైనా గంజాయి ,తదితర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు గాని, డయల్-100 కు గాని , 8712671111 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1444 కి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ రామకృష్ణ, నరసింహ ,జహంగీర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



కోస్గిలో..



నారాయణపేటలో..

మత్తుకు బానిసలై..
జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

- సీనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాస్



నవతెలంగాణ - నారాయణపేట

మత్తుకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పేట జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు బుధవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మారకద్రవ్యాల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాస్. అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం, మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను యువతకు జడ్జీ వివరించారు. యుక్త వయస్సులో ఉన్నప్పుడు కొందరు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తుంటారని, కొత్త ప్రయో గాలతో ప్రమాదాలు తెచ్చుకుంటున్నారన్నారు. ఎక్కువగా ఇలాంటి సమయంలోనే మత్తు పదార్థాలకు అలవాటు పడుతుంటారని తెలిపారు. ఆడ, మగ అని తేడా లేకుండా అమ్మాయిలు కూడా మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. ఒక్కసారి అలవాటు పడితే మత్తు ముంచేస్తుందన్నారు. తల్లిదండ్రులు పట్టించుకోకపోడం, ఉద్యోగ సమస్య వంటివి యువతను మత్తుకు అలవాటు పడేందుకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయన్నారు. చిన్న వయసులోనే పిల్లలు మత్తుకు అలవాటు పడుతున్నారని, ఇంట్లో గొడవలు, పెంపకంలో లోపాలు, తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరికి అలవాటు ఉండటం పిల్లల్ని మత్తుపదార్థాల వైపు చూసేలా చేస్తున్నాయని, ఒకసారి బానిసైతే చాలు దుష్ప్రభావాలు ఉంటాయన్నారు. వివిధ ప్రైవేట్ పాఠశాలలు, స్కూళ్లకు సైతం పాకడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మాదక ద్రవ్యాలు అనగా మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే కొన్ని పదార్థాలు. వీటిని ప్రపంచమంతా డ్రగ్స్ అని వ్యవహరిస్తారని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడకం ప్రమాదకరమని చెప్పారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదన్నారు. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా అనగా 185 మిలియన్ల మంది మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు తెలుపు తున్నాయన్నారు. మాదక ద్రవ్యాలలో వివిధ రకాలున్నాయని వాటిలో నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, స్టెరాయిడ్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్.ఎస్.డీ ముఖ్యమైనవని వివరించారు. మాదక ద్రవ్యాలు నల్ల బజారులో అందుబాటులో ఉంటున్నాయని, యువత వాటిని వినియోగిస్తూ చెడిపోయి దేశానికి ద్రోహం చేస్తున్నారన్నారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారన్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీటిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరని చెప్పారు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసిందన్నారు. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా శిక్షార్హులని తెలిపారు. ఇలాంటి వ్యసనపరుల్ని మళ్ళీ మామూలు మనుషుల్ని చేయడం చాలా కష్టమైన పని అని , వీరిని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిఫెన్స్ కౌన్సిల్స్ కే. లక్ష్మీపతి గౌడ్, నాగేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో..
నేరస్తుడికి 20ఏళ్ల జైలు శిక్ష

- రూ.20వేల జరిమానా



నవతెలంగాణ - నారాయణపేట / ధన్వాడ

పోక్సో కేసులో..నిందితుడికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష , రూ.20వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. కేసుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. ధన్వాడ మండలానికి చెందిన మైనర్ బాలికను శంషాబాద్ లోని సిద్ధార్థ నాగర్ కాలనీకి చెందిన నరసింహ తండ్రి కృష్ణయ్య(21) వృత్తి, కారు డ్రైవర్ అనే వ్యక్తి ఒంటరిగా ఇంటిదగ్గర ఉన్న మైనర్ బాలికను ప్రేమపేరుతో మాయ మాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని బలవ ంతంగా తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడని, అట్టి విషయం పై బాధి తురాలి తండ్రి 16.09.2023న ధన్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేయగా అప్పటి సీఐ రాజేందర్ కేసును ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా ప్రస్తుత ఎస్ఐ రమేష్, సీఐ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు.. కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ విజయ్ కుమార్, అరవిందు,హెచ్‌జీ హనుమంతు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా నిందితుడిపై నేరం నిరూపణ అయినందున బుధవారం 26.06.2024న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండీ. రఫీ నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 20,000ల జరిమానా విధించినట్లు తెలిపారు. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం ప్రభుత్వం చెల్లించాలని తీర్పు ఇవ్వనైనది అని ఎస్పీ తెలిపారు. కేసు ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడటంలో బాగా పనిచేసిన అప్పటి పోలీస్ అధికారులను, ప్రస్తుత పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్‌లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో అమ్మాయిలను, మహిళలను వేధించిన, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఎస్పీ హెచ్చరించారు.

జీరో బిల్లు కోసం.. దరఖాస్తు చేసుకోండి

- ఎంపీడీవో పావని, సూపరింటెండెంట్ సోమయ్య

నవతెలంగాణ - మరికల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు .. మరికల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మరికల్ ఎంపీడీఓ కార్యాలయంలో జీరో బిల్లుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో పావని, ,సూపరింటెండెంట్ సోమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బుధవారం నాటికి 300 దరఖాస్తు ఫామ్స్ వచ్చాయని, ఆన్‌లైన్‌లో 140 అప్లికేషన్ ఫామ్ నమోదు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం విద్యుత్ బిల్లులు సమస్యలను మండల కేంద్రంలోని ప్రజా పాలన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జీరో బిల్లు పొందని వారు తమ ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, విద్యుత్ బిల్లులు నెంబర్లను, దరఖాస్తు రాసి ప్రజా పాలనాధికారికి అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని మరికల్ మండల ప్రజలు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో, సూపరింటెండెంట్ సూచించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవ తెలంగాణ - నారాయణపేట



సీజనల్ వ్యాధులు రాకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తో కలిసి డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ కమిటీ అధికారులతో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీలలో శానిటేషన్ పెంచాలన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణాలలోని పరిసర వార్డులలో డ్రైనేజీలు, రోడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక కేబుల్ ఛానల్ ద్వారా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. పైప్ లైన్ లీకేజీ లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. డీఈఓ పరిధిలో పాఠశాలల వంటగదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ జిల్లాలో మలేరియా, డెంగ్యూ లాంటి కేసులు లేవని డిపిఓ పరిధిలో గ్రామ పంచాయతీల శానిటేషన్ పనులు చూడాలన్నారు. మురుగు కాలువల పరిశుభ్రత కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడం వీధులలో ఫాగింగ్ చేయడం వల్ల దోమల నివారణ జరుగుతుందని తెలిపారు. డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో క్యాంపులు ఏర్పాటు చేసి శానిటేషన్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మాసాల వారిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి సూపరింటెండెంట్ రంజిత్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ రాఘవేంద్ర రెడ్డి, ఈఈ రంగారావు, డీఎల్‌పీఓ సుధాకర్‌రెడ్డి, జీసీడీఓ పద్మనళిని, డీఆర్డీఎ రాజేశ్వరి, డీడబ్ల్యూ ఓ నరసింహారావు, ట్రైబల్ అధికారి యాదమ్మ, ఎ.ఎస్.డబ్ల్యూ ఓ కన్యా కుమారి, మున్సిపల్ కమిషనర్లు నారాయణపేట, మక్తల్, కోస్గి, డీపీఆర్ఓ ఎంఏ రషీద్, మత్స్యశాఖ అధికారి రానా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



పెద్దకొత్తపల్లి : మండలంలోని చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన పెబ్బేటి కృష్ణయ్య మత్స్య కారుడు, అలాగే గత నెల రోజుల క్రితం మందుల పెద్ద వీరన్న మృతి చెందాడు. బుధవారం చెన్నపురావుపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చెంది వెంకటస్వామి ఉపాధ్యక్షుడు పుట్ట కాసిం , సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో మృతుని భార్య పెబ్బేటి లక్ష్మీదేవమ్మకు రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మందుల వీరన్న భార్య బక్కమ్మకు కూడా రూ.5000 ల ఆర్థిక సహాయం అందజేశారు. సొసైటీ సభ్యులకు బాధ్యత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చెంది వెంకటస్వామి ,ఉపాధ్యక్షుడు పుట్టకాశిం ,కార్యదర్శి అనుకలి లక్ష్మణ్ , మాజీ అధ్యక్షులు పుట్ట ఈశ్వరయ్య, సోనాలిక వెంకట్ స్వామి, నిరటి భాను ప్రకాష్ ,శేషయ్య , బోనమును బిచన్న, సొసైటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేటి భూ సదస్సును జయప్రదం చేయండి

- వ్య.కా.సం. జిల్లా కార్యదర్శి గోపాల్

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న భూ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ భూ సదస్సుకు పేట జిల్లాలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భూమి సాగు చేస్తున్న రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు బాలప్ప, గోపాల్ కోరారు. ఈ సదస్సుకు స్థానిక శాసన సభ్యురాలు చిట్టెం పర్నిక రెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు జిల్లాలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేద రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని మరికల్ , కంసాన్ పల్లి, కొల్లంపల్లి ,లింగం పల్లి, గత్ప, పిడ్డెం పల్లి, కన్మనూర్ గ్రామాలలో అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని గత ప్రభుత్వాలను అడిగినను పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఇట్టి భూములకు పట్టాలు ఇవ్వాలని చేపట్టనున్న భూ సదస్సుకు భూ సాగుదారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28న (శుక్రవారం) ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

- ధర్మ సమాజ్ పార్టీ



మక్తల్ : ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయవద్దని ధర్మ సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు అడ్వకేట్ దశరథ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ప్రభు త్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నియమించి నాణ్య మైన విద్యను అందించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని సూచి ంచారు. పాఠశాలలో అహ్లాదకర వాతావరణం కలిగి ఉండాలని, ఆడుకో వడానికి పాఠశాల ఆవరణంలో ఆట స్థలం ఉండాలని పేర్కొన్నారు. అలాగే విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల పిల్లలకు కేటాయించాలని కోరారు.

జిల్లా జడ్జీని కలిసిన ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా జడ్జి కె. కుషా ని జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం జిల్లా లో నమోదు అవుతున్న కేసులు, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై చర్చించారు.

బ్లూమ్స్ స్కూల్‌ను ప్రారంభించిన డైరెక్టర్ సంజీవరెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ సారథ్యంలో నూతనంగా నిర్మించిన బెటర్ లైఫ్ బ్లూమ్స్ స్కూల్ ను బుధ వారం పాఠశాల డైరెక్టర్ సంజీవరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విశాలమైన తరగతి గదులతో పాటు చిన్నారులకు సులభ రీతిలో అర్థమయ్యేటట్లు నిష్ణా తులైన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నట్లు తెలి పారు. అనతి కాలంలోనే పాఠశాల విద్యా బోధనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆదరాభి మానాలు పొందడం వల్ల నిర్ణీత అడ్మిషన్లు స్వల్ప వ్యవధిలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

- జెడ్పీ చైర్ పర్సన్ సరిత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ సరిత పిలుపునిచ్చారు. బుధవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల కృష్ణవేణి చౌరస్తాలో మిషన్ పరివర్తన పేరుతో నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ బీ.ఎం. సంతోష్, ఎస్పీ టి .శ్రీనివాసరావుతో కలిసి జెడ్పీ చైర్పర్సన్ ప్రారంభించారు. పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే నష్టాలపై విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ అవగాహనతో ముందుకెళ్లాలన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు యువత తమ వంతు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు చదువు పైనే దృష్టి పెట్టి తమ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకోవాలని, మాదకద్రవ్యాల బారిన పడితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు పోలీసులే కాకుండా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా స్వీకరించి అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబోయే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు. కలెక్టర్ బీ.ఎం. సంతోష్ మాట్లాడుతూ 1989 నుంచి ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని, దీని ప్రాము ఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడిన యువతను కుటుంబ సభ్యులు అవసరమైన చికిత్స చేయించాలని కోరారు. జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. 17-18 ఏళ్లలోపు యువత డ్రగ్స్ బారిన పడేందుకు ఎక్కువగా అవకాశం ఉందని, ఈ సమయంలో వీరికి డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థులు చక్కగా చదువు కోవాలని శారీరకంగా, మానసికంగా బలంగా ఉండవచ్చని పేర్కొన్నారు. యువత మత్తు పానీయాలు, సిగరెట్లు, గుట్కాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దన్నారు. ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ .. పౌరులు మాదకద్ర వ్యాలకు బానిసలు కాకుండా మాదక దవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పటిష్ఠమైన చర్యలు చేపట్టిందని, జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ నార్కోటెక్ బ్యూరో ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు ఎస్పీ తెలిపారు. విద్యార్థులు అందరు ఈ దశ నుండే మాదక ద్రవ్యాల వల్ల జరిగే దుష్పరిణామాలపై అవగాహన పెంచు కొని కుటుంబ సభ్యులకు, తమ గ్రామలలో ప్రజలను చైతన్యం చేయా లన్నారు. రాష్ట్రంలోకి మాదక ద్రవ్యాల ను రాకు ండా చూ సే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని, ఎట్టి పరిస్థి తుల్లోనూ డ్రగ్స్ రాష్ట్రం లోకి రాకుండా చూడాలని, డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి వీటి బారిన పడ కుండా యువత సురక్షితంగా ఉండాలన్నారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ డ్రగ్స్ నివారణకు సంబం ధించిన ప్రతిజ్ఞను విద్యార్థులు, అధికారులతో చేయించారు.డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలులో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. 'ఐయాం యాంటీ డ్రగ్ షోల్డర్' అనే పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద జెడ్పీ చైర్ పర్సన్ , కలెక్టర్, ఎస్పీ తదిత రులు సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, అదనపు ఎస్పీ గుణశేఖర్, డీఎస్పీ సత్యనా రాయణ, వివిధ శాఖల అధికారులు, విద్యా ర్థులు, యువత, స్థానిక ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..

మాదకద్రవ్యాలకు దూరంగాఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ - గట్టు

యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని మండల ఎస్ఐ కే టీ మల్లేష్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పోలీసుశాఖల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ వంటి కార్యక్ర మాలు నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతి రేక దినోత్సవాన్ని పురస్కరించు కుని యువతను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడమని తమకు మాట ఇవ్వాలని విద్యార్థినీ, విద్యార్థులచే ప్రమాణం చేయించారు. విద్యా ర్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమా చారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమా చారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. టోల్ ఫ్రీ నెం.14500కు సమాచారం అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలోని పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ, అవగాహన సదస్సు ..

నవతెలంగాణ - ధరూర్

కేటీ దొడ్డి యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని ఎస్ఐ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పోలీసుశాఖల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ వంటి కార్యక్ర మాలు నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించు కుని యువతను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ...డ్రగ్స్ బారిన పడమని తమకు మాట ఇవ్వాలని విద్యార్థినీ విద్యార్థులచే ప్రమాణం చేయించారు. డ్రగ్స్ సేవి స్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్య లు తీసుకుంటామని, సమాచారం అందిం చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. టోల్ ఫ్రీ నెం.14500కు సమాచారం అందించాలన్నారు.పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ , దాస్ నాయుడు,హెూమ్ గార్డ్ శ్రీను , కృష్ణ, ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయలు జయన్న తదితరులు పాల్గొన్నారు.



ధరూర్‌లో..



గట్టులో..

మున్సిపల్ కార్మికులను..
పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

- కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి మున్సిపల్ సేవలను థర్డ్ పార్టీ కాంట్రాక్టుకు అప్పజెప్పరాదని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కలెక్టర్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ వెంకటస్వామి , వీవీ నరసింహ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు పట్టణాల్లో మున్సిపాలిటీలలో పరిశుభ్రంగా వీధులను ఉంచడంలో డ్రైనేజీ క్లీన్ చేయడంలో రోడ్లను శుభ్రంగా ఉంచి అంటు రోగాల నుంచి ప్రజలను కాపాడడంలో , కరోనా విపత్తు సమయంలో ముఖ్యపాత్ర పోషించి సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలయ్యాయని అన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరి వేచిగా నిర్ణయించి ఇవ్వాల్సింది పోయి గుడ్డు గుత్తగా కార్మికులందరికీ ఒకటే వేతనం ఇస్తామని జీవోలు ఇవ్వడం కార్మిక వర్గానికి గందరగోళం గురి చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. అలాగే పట్టణాల్లో ప్రజలకు అందుతున్న సేవలను ప్రైవేటు థర్డ్ పార్టీ కాంట్రాక్టుకు ఇవ్వడం అంటే పట్టణంలో నివసిస్తున్న పేద ప్రజలపై భారం మోపడం తప్పా వేరే ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి కనీస వేతనం రూ. 26వేలు చెల్లించి, కాంట్రాక్టు , ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న పీఎఫ్, ఈ ఎస్ ఐ అమౌంటు కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని , మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు మహేంద్ర, ఘటన జిల్లా నాయకులు శివన్న, నరేష్, వీరేష్ గద్వాల అధ్యక్షులు రాజేష్, దవులమ్మ , రుతమ్మ , వీరేశమ్మ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ..
యూత్ కాంగ్రెస్ డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ శ్రీను



నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లాకు నూతన విచ్చేసిన ఎస్పీ తోట శ్రీనివాస రావు ను జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ శ్రీను బుధవారం ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎస్పీ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని, జిల్లాలోని యువతను చెడు దారిలో వెళ్లకుండా చర్య తీసుకోవాలని కోరారు. జిల్లాలోని ఎక్కువ శాతం రైతులే ఉన్నారని, వారిపట్ల నాణ్యతమైన విత్తనాలు రైతులకు అందేవిధంగా నకిలీ విత్తనాలు తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దళితులపై దాడులను ఖండించాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

ఎస్ఐకి సన్మానం



నవతెలంగాణ - గట్టు

మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవల బదిలీపై వెళ్లిన ఎస్సై స్థానంలో వనపర్తి నుంచి గట్టు పోలీస్ స్టేషన్ కు వచ్చిన నూతన ఎస్ఐ కేటి మల్లేష్‌ను జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపా ధ్యక్షులు వరలక్ష్మీ వెంకటస్వామి గౌడ్ పోలీస్ స్టేషన్‌కి చేరుకొని ఆయన్ని శాలువాతో సన్మాని ంచారు. ప్రతి ఒక్కరూ గట్టు మండల ప్రజలకు ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడి ప్రజలపై ప్రేమ చూపుతూ చిన్న, పెద్ద లేకుండా ప్రతి ఒక్కరితో స్నేహభావం కలిగి ఉండాలని కోరారు.

ఎంఎస్ఎఫ్ నాయకులను పరామర్శించిన
కేకేసీ రాష్ట్ర నాయకులు



నవతెలంగాణ - గట్టు

అయిజ పట్టణంలోని బ్రహ్మానంద రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బల్గెర ముక్కేరన్న కుమారుడు పాలమూరు యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకుడు బండారి బాబు తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ...ఆస్పత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకున్నారు. బుధవారం ఈ విషయాన్ని తెలుసుకున్న బండారి తూము డేవిడ్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ కేకేసి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,తుమ్మలపల్లి రవి నాయుడు, గట్టు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గద్వాల వీరేష్, బండారి సునంద్‌లు ఆయన్ని పరామర్శించారు.

పోక్సో కేసు నిందితుడికి జైలు శిక్ష

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన పోక్సో కేసు నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష , రూ.5వేల జరిమానా విధిస్తూ జిల్లా పీడీజే కోర్టు జడ్జీ , పోక్సో కోర్టు జడ్జీ కుషా బుధవారం తీర్పు ఇచ్చారు. కేసుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.13.08.2020 తేదీన మల్దకల్ మండలం లోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలిక పోలీస్ స్టేషన్ కు వచ్చి తేది 12.08.2020న కుటుంబ సభ్యులతో కలసి పత్తి పొలం లోని సీడ్ క్రాసింగ్ కోసం వెళ్లి పొలం లో పనులు చేసుకొని సాయంత్రం బహిర్భూమికి పక్క పొలం లోకి పోయి వస్తుండగా ప్రక్క పొలంకు చెందిన వ్యక్తి ఆ మైనర్ బాలికను బలవంతంగా పట్టుకొని అరవకుండా ఉండేందుకు నోట్లో బట్ట కుట్టి అత్యాచారయత్నం చే యగా బాలిక గట్టిగా అరుస్తూ ఆతడి నుంచి తప్పిం చుకొని తమ పొలం లోని అమ్మ,నాన్నల దగ్గరకు వెళ్లి జరిగిన విషయం చెప్పింది. నిందితుడి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు క్రైం నం 168/2020 376 r/w 511ipc ,sec 7 r/w 8 of POCSO Actగా కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు.. విచారణ చేపట్టిన అప్పటి పోలీస్ అధికారులు మైనర్ బాలిక పై నిందితుడు అత్యా చార యత్నం చేసింది నిజమని తేలడంతో వారి ని అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్ కు పంపి ంచారు. తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారని తెలిపారు. ఎస్పీ తోట శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. కోర్టులో కేసు ట్ర యల్ సమయంలో జిల్లా అదనపు ఎస్పీ కె . గుణ శేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ శ్రీ సత్యనా రాయణ, గద్వాల సీ ఐ బీమ్ కుమార్, ఎస్ఐ సురేష్ గౌడ్ కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేశారని పేర్కొన్నారు. . బుధవారం జిల్లా పీడీజ కోర్టు జడ్జీ I/c పోక్సో కోర్టు జడ్జీ కుషా ఇరువురి వాదనలు విన్న తర్వాత నిందితుడి పై నేరం రుజు వైనందున నిందితుడు తెలుగు జయరాం తండ్రి చిన్న బిసన్న (20)వృత్తి కూలీ, మల్దకల్ మండ లంకు 3 సంవత్సరాల జైలు శిక్ష రూ.5 వేల జరి మానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నేరస్థులకు జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంద్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ లు రామ్ దాస్, స్వామి రాజు సహకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారులైన ఎస్ఐలు కే. ఓబుల్ రెడ్డి, ఆర్.శేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్ కుమార్‌ని, కోర్టు లైసన్ అధికారులు ఎస్ఐ అరుణ, హెడ్ కానిస్టేబుల్ సాయి బాబా, కోర్టు డ్యూటీ అధికారులు రామ్ దాస్, స్వామి రాజు లను ఎస్పీ అభినందించారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

కర్ణాటక రాష్ట్రంలో రాయచూరు జిల్లా కేంద్రంలో జరిగిన వివాహం వేడుకల్లో.. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం రాయచూరు జిల్లా కేంద్రంలో శివుని నూతన దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. అలాగే రాయచూర్ లోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మల్దకల్ బాబు కుమారుడి వివాహ వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌పాల్గొని నూతన వధూ వరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్ర మాల్లో జెడ్పీ టీసీ రాజశేఖర్, కే.టీ దొడ్డి మండల అధ్యక్షుడు ఉరుకుందు, రాయచూరు కౌన్సిలర్ తిమ్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు హనుమంతు, చంద్రశేఖర్, అమరేష్, గోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు , కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు విజయ్, రంగస్వామి గోపాల్, అంజి, బీమన్ గౌడ్, జ్ఞానేశ్వర్ , వన్నప్ప, రామాంజనేయులు, ఆంజనేయులు, వీరేష్ పాల్గొన్నారు.



విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

- మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి



నవతెలంగాణ- ఉండవల్లి

గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల బాధ్యతతో నిర్వహించాలని, రికార్డులను తప్పనిసరిగా నమోదు చేయాలని మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అన్నారు. బుధవారం మానవపాడు మండలంలోని పెద్ద అందాలపాడు నారాయ ణపురం గ్రామ పంచాయతీలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీలో ఉండే రికార్డులను నమోదు ఎందుకు చేయలేదని పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నించారు. నర్సరీలోనూ జరుగుతున్న పనులను శానిటైజర్ డంపింగ్ యార్డ్ జనన , మరణ నమోదు తదితర విషయాలను తప్పనిసరిగా రికార్డులో ఉండాలని అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పకుండా మాస్టర్ లో పేర్లు నమోదు చేసి రోజువారీ కూలీల పనుల దినాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఉపాధి పథకం ద్వారా కూలీలు లబ్దిపొందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. యువకుడు మృతి



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని సాతాపూర్ గ్రామంలో చెటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి..సాతాపూర్ గ్రామానికి చెందిన కోడెల నాగులు కుమారుడు శివ(17) యువకుడు వ్యవ సాయ పనుల కోసం ట్రాక్టర్ నడిపి సాయంత్రం ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో యువకుడు ట్రాక్టర్ కిందపడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సమాచారాన్ని పోలీస్ స్టేషన్లో అడగగా తమకు ఎలాంటి సమాచారం అంద లేదని తెలిపారు.

